పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

నుండి
శ్రీ పి.చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా,ఎ.పి.
గోరంట్ల, గుంటూరు.

**సర్క్యులర్ నెం.540/BL/D2/2019-20, తేది:09-07-2017.**

విషయం: మెప్మా,ఎ.పి – ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కార్యక్రమం - SHG/SLF/TLF లలో జరిగే మోసాలపై ప్రతి సమావేశంలో చర్చించి సభ్యులకు, లీడర్లకు మరియు ఓ.బి మెంబర్లకు అవగాహన కల్పించడం - గురించి.

*******

పట్టణ పేదరిక నిర్మూలన కొరకు వివిధ కార్యక్రమాల అమలుతో ఏంతో వ్యూహాత్మకంగా మెప్మా సంస్థ కృషిచేయుచున్నది. పేదరిక నిర్ములనలోను పేదలందరినీ సంఘటితం చేసి వారికి ఆర్థిక బరోసానిచ్చి ఆర్థికంగా వృద్ధి సాదించుటకు మెప్మా సిబ్బంది ప్రణాళిక బద్ధంగా పనిచేయుచున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం మరియు బ్యాంకులు అందించు ఆర్థిక ఫలాలను పేదలకు అందకుండా అక్కడక్కడ కొంతమంది సిబ్బంది, లీడర్లు, ఆర్.పి లు ఇంకా ఇతరులు చేస్తున్నారని కొన్ని ఫిర్యాదులు సంస్థ దృష్టికి రావడం జరిగినది. ఇటువంటి కొద్దిమంది వలన పేదల సమగ్రాభివృద్ధి సాదించాలన్న మెప్మా లక్ష్యం నెరవేరకుండా పోతుంది. ఇటువంటి వారిని మరియు సంఘటనలను నివారించుటకు మెప్మా ఈ క్రింద జాగ్రత్తలు తీసుకోనుటకు ఆదేశాలు జారీచేయడమైనది.

**ఆర్థిక పరమైన మోసాలకు ప్రలోభించే ముఖ్య కారణాలు – తీసుకోవలసిన జాగ్రత్తలు :**

1) ఆర్థిక పరమైన మోసాలకు ప్రధాన కారణం, SHG/SLF/TLF స్థాయి సమావేశాలలో విధిగా ఆర్థిక లావాదేవిల అంశాలను చర్చించుకోకపోవడం మరియు సభ్యులకు వివరాలు తెలియపర్చక పోవడం:
   - వీటిని అదిగమించేందుకు ప్రతి మీటింగు లోను తగు సమయం కేటాయించి వారి సంఘం/ సమాఖ్య లో ప్రతి నెలలో ఆర్థికలావాదేవీలను చర్చించి ప్రారంబ బ్యాంకు నిల్వ ఎంత, నెలలో జరిగిన లావాదేవిల వివరాలు మరియు నెలఖరకున ఉన్నబ్యాంకు నిల్వ వివరాలు సభ్యులకు తెలియపరచి తీర్మానాలను తప్పనిసరిగా చేయవలెను. దీనికి సంబందిత ఆర్.పి మరియు సి.ఓ లు బాధ్యులు.
2) SLF/TLFకు సంబందించిన రిజిస్టర్లు మరియు చెక్కు బుక్ లను ఓ.బి మెంబర్ల దగ్గర కాకుండా వేరేచోట గాని ఆర్ .పి ల వద్ద ఉంచడం :
   - సంఘాలు, ఫెడరేషన్ కు సంభదించిన పుస్తకాలు మరియు చెక్కు బుక్కులు లీడర్లకు మరియు ఓ.బి మెంబర్ల వద్ద మాత్రమే ఉంచాలి. దీనిని అమలు చేసే భాద్యత సంబందిత సి.ఓ మరియు ఆర్.పి తీసుకోనవలెను.
3) చెక్కు బుక్ పై ఓ.బి మెంబర్లు ముందుగానే సంతకాలు చేయడం:
   - చెక్కు బుక్ పై ఓ.బి మెంబర్లు ఎట్టి పరిస్థితులలోను ముందుగానే సంతకాలు చేసి ఉంచరాదు. సమావేశంలో చర్చించిన తర్వాత సభ్యుల సమక్షంలో మాత్రమే సంతకాలు చేయాలి. అలాచేయని పక్షంలో, సంతకాలు చేసిన లీడర్లు పూర్తి భాద్యత వహించాలి.

4) చెల్లింపులను వేరేవారికి చెక్కు రూపంలో ఇచ్చేసమయంలో :

- చెల్లింపులను వేరేవారికి చెక్కు రూపంలో ఇచ్చేసమయంలో చెక్కును క్రాస్ చేసి అకౌంట్ పేయీ గా ఇచ్చిన యెడల సదరు నగదు వారి అకౌంట్కు నేరుగా జమ కాబడును మరియు ప్రూఫ్ కూడా ఉంటుంది. సంబందిత ఆర్.పి తగిన చర్యలు తీసుకోవలెను.

5) SHG సభ్యులు బ్యాంకు లోను తీసుకునేటప్పుడు :

- SHG సభ్యులు బ్యాంకు లోను తీసుకునేటప్పుడు సుక్ష్మ రుణ ప్రణాళిక (MCP) ప్రకారం సభ్యుల వ్యక్తిగత ఖాతాలకు డబ్బు జమ చేయవలసినదిగా బ్యాంకు మేనేజర్ వారికి తీర్మానం ఇస్తే వారి ఋణ మొత్తము సభ్యుల యొక్క వ్యక్తిగత ఖాతాలకు జమచేయడం జరుగుతుంది. సభ్యులు వారికీ అవసరమయినప్పుడు విత్ డ్రావల్ రూపంలో గాని, ATM ద్వారా గాని, సరుకు కొనుగోలు చేయునప్పుడు కార్డు స్వైప్పింగ్ ద్వారా డబ్బు బదిలి చేయవచ్చును, తద్వారా మధ్యవర్తి ప్రమేయం లేకుండా చేసుకొనవచ్చును.

6) SHG సభ్యులు బ్యాంకు లోను చెల్లించేటప్పుడు మరియు సేవింగ్స్ ఖాతాలో నగదు జమ చేయునప్పుడు ప్రతీసారి ఒకే లీడర్ కాకుండా సభ్యులు అందరు వంతులు వారిగా బ్యాంకుకు వెళ్ళి నగదు చెల్లింపు అయిన వెంటనే పాస్ బుక్కులు లో ఎంట్రీలు వేయించుకొని సరిచుసుకోనవలెను.

7) డిజిటల్ బ్యాంకింగ్ లో ముఖ్యంగా సభ్యులు తీసుకోవలసిన జాగ్రత్తలు:

- డెబిట్ కార్డు లేదా క్రెడిట్ కార్డు వివరాలను కాని పిన్ నెంబర్ ను కానీ ఎవ్వరికీ ఇవ్వకూడదు మరియు ఫోన్ లో అడిగిన వివరాలు చెప్పకూడదు. ఈ వివరాలను బ్యాంకు వారు కూడా అడగరు. అటువంటి ఫోన్ కాల్స్ వస్తే ఏ విధమైన సమాచారం ఇవ్వకూడదు. కార్డు ఉపయోగించేటప్పుడు పిన్ నెంబరు ఎవ్వరికీ కనపడకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

**పై అంశాలపై సత్వరం తీసుకోవలసిన చర్యలు:**

1) సభ్యులకు, లీడర్లకు మరియు ఓ.బి మెంబర్లకు పై తెలుపబడిన ఆర్థిక పరమైన అంశాలపై ప్రతి సమావేశములో ఆర్థిక అక్షరాస్యతపై కొంత సమయం కేటాయించి సంబందిత DMCs/CMMs/TMCs/COs పూర్తి అవగాహనా కల్పించాలి.
2) PDs మరియు DMCs/CMMs/TMCs లు పాల్గొను సమావేశములో పై విషయాలు చర్చించి, రికార్డులు, చెక్కు బుక్కులు పరిశిలించి సక్రమంగా కార్యక్రమాలు జరిగేలా చూడాలి.

మిషన్ డైరెక్టర్

9.7.2019

అన్ని జిల్లాల పధక సంచాలకులకు మరియు పధక అధికారి వి.యం.సి.

మెప్మా హెడ్ ఆఫీస్ నందుగల అన్ని జిల్లాల ఇంచార్జి లకు.